- ప్రాంతీయ పార్టీలే కింగ్ మేకర్స్!
- గవర్నర్ ఫుల్ వీడియో నా దగ్గరుంది: మమత
- ఏఐతో వాతావరణ సంక్షోభం అధ్వానం
- ప్రజ్వల్ కేసు బయటపెట్టిన బీజేపీ నేత అరెస్ట్
- మూడో విడతలో 65.68 శాతం పోలింగ్

..లోపలి పేజీల్లో



మన రాష్ట్రం మన పత్రిక

# నమస్తే తెలంగాణ

NAMASTE TELANGANA

నిపుణ

పోటీ పరీక్షలు, అకడమిక్‌కు సంబంధించిన మెటీరియల్ నేటి 'నిపుణ' ఈ పేపర్‌లో..

ఆదివారం SUNDAY 12.5.2024 | కరీంనగర్ KARIMNAGAR | పేజీలు: 16+ 32 పేజీల ఆదివారం అనుబంధం Pages: 16+ 32 Pages SUNDAY supplement

సంపుటి (Volume): 13 ‖ సంచిక (Issue): 318 ‖ వెల (Price) రూ.8.00

PUBLISHED FROM KARIMNAGAR • HYDERABAD • WARANGAL • KHAMMAM • NALGONDA • MAHABUBNAGAR • NIZAMABAD

www.ntnews.com /ntdailyonline


## కాంగ్రెస్ ఒక శాపం

# బీఆర్ఎస్‌తోనే తెలంగాణకు లాభం

### బస్సు యాత్రలో ప్రజల సందేశమిది



## కేసీఆర్ గుండెల్లో తెలంగాణ జనం గుండెల్లో కేసీఆర్

### తెలంగాణ ఎమోషన్, ఉద్వేగం కేసీఆర్

- నా రాజకీయ భవిష్యత్తు అంతా పణంగా పెట్టి తెలంగాణ కోసం కొట్లాడిన
- ప్రత్యేక రాష్ట్రం కోసం నేను ఎంత కష్టపడ్డనో తెలంగాణ ప్రజలకు తెలుసు
- తెలంగాణ గడ్డ నుంచి నన్ను తుడిపేయాలని అనుకునేటోడు పిచ్చోడు
- కానీ, తెలంగాణ ప్రజలు ఏమాత్రం పిచ్చోళ్లుకాదు.. కేసీఆర్ భావోద్వేగం

*ఈసారి కేంద్రంలో ప్రాంతీయ పార్టీల కూటమిదే అధికారం. జాతీయ పార్టీలైన కాంగ్రెస్, బీజేపీకి మద్దతిచ్చే రోజులు పోయినయ్. ప్రాంతీయ పార్టీలకు మద్దతిచ్చేందుకు వారే ముందుకొచ్చే పరిస్థితులు రాబోతున్నయ్. ఎన్నికల తర్వాత ప్రాంతీయ శక్తుల కూటమి బలోపేతమవుతుంది. వందకు వందశాతం జరిగేది అదే. బీజేపీకి 200 సీట్లు కూడా వచ్చే పరిస్థితి లేదనే మోదీ ప్రతిరోజూ చొక్కాలు చింపుకొని గాండ్రిస్తున్నరు. తెలంగాణ, ఏపీలో బీజేపీకి ఒక్క సీటు కూడా వచ్చే పరిస్థితి లేదు. 130 సీట్లున్న దక్షిణాదిలో బీజేపీకి వచ్చేది ఆరేడు సీట్లే. ఈసారి ఆశ్చర్యకరమైన ఫలితాలు వస్తయి. అది మీరు చూస్తరు. దేశంలో కాంగ్రెస్ పరిస్థితి మరింత దిగజారింది.*

– కేసీఆర్



తెలంగాణభవన్‌లో జరిగిన మీడియా సమావేశంలో మాట్లాడతున్న కేసీఆర్. చిత్రంలో మాజీ మంత్రులు పొన్నాల లక్ష్మయ్య, మహమూద్ అలీ, ఎంపీ సురేశ్‌రెడ్డి, ఎమ్మెల్సీ వాణీదేవి

*కేసీఆర్ ఇజ్ ది హిస్టరీ ఆఫ్ తెలంగాణ. కేసీఆర్ ఇజ్ డెఫినెట్లీ తుడిచివేయలేని ఎమోషన్ తెలంగాణకు. కేసీఆర్‌కు తెలంగాణకు ఉన్న బంధం అది. (తెలంగాణకు) ఎక్కడా, ఎటువంటి దిక్కూ దివాణం లేనప్పుడు.. నా పదవులు, నా రాజకీయ భవిష్యత్తు అంతా పణంగా పెట్టి తెలంగాణ కోసం ఎంత కష్టపడ్డనో తెలంగాణ ప్రజలకు తెలుసు. నా గుండెలో తెలంగాణ ఉంటది. తెలంగాణ ప్రజల గుండెల్లో కేసీఆర్ ఉంటడు. గెలుపోటములు పక్కకు పెడితే.. కేసీఆర్ ఇజ్ డెఫినెట్లీ ది ఎమోషన్ ఆఫ్ తెలంగాణ. వంద శాతం ఆ బాండేజ్ కేసీఆర్‌కు ఉంటది. కేసీఆర్‌ను వట్టిగనే గిల్లిపడేస్తం..తుడిచిపడేస్తం అని ఎవడైనా అనుకుంటే.. వాడు పిచ్చోడవుతడు తప్ప కేసీఆర్ గానీ, తెలంగాణ ప్రజలు గానీ పిచ్చోళ్లు కారు.*

– కేసీఆర్

**కాంగ్రెస్‌పై ప్రజల్లో ఆగ్రహం.. ఎన్నికల్లో ఫలితం చవిచూస్తారు**

**రేవంత్‌రెడ్డి చెప్పినవి ఎన్ని నిజమయ్యాయో ప్రజలకు తెలుసు**

**లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్ భారీ మూల్యం చెల్లించక తప్పదు**

**పంటల బోనస్ బోగస్ అయింది.. రైతుబంధు ఆగం అయింది**

**రైతుబంధును అపహాస్యం చేసి ఎగ్గొట్టేందుకు ఎత్తుగడలు**

**ఏ సంవత్సరం పంద్రాగస్టుకు రేవంత్ రుణమాఫీ చేస్తారో!**

### ఎన్నికల తర్వాత కేంద్రంలో ప్రాంతీయ శక్తులదే అధికారం

- ఏదో ఒక జాతీయ పార్టీ సపోర్ట్ చేయక తప్పని స్థితి కల్పిస్తం
- అవకాశం వస్తే కచ్చితంగా ప్రధానమంత్రి రేసులో ఉంటా
- బీఆర్ఎస్‌కు 14 సీట్లు ఇస్తే కేంద్రంలో తడాఖా చూపిస్తా
- బీజేపీకి 200 సీట్లకు మించవు.. సౌత్‌లో 10 కూడా రావు
- తెలంగాణలో కాంగ్రెస్, బీజేపీని మించి బీఆర్ఎస్‌కు సీట్లు
- బీఆర్ఎస్‌కు 12–14సీట్లు.. 9 చోట్ల కాంగ్రెస్ మూడో స్థానం
- రాష్ట్రంలో బీజేపీకి ఒక్క సీటు వస్తే గొప్ప: బీఆర్ఎస్ అధినేత

**'మా పాలన చూసి ఓటేయండి.. ఈ లోక్‌సభ ఎన్నికలు మా పరిపాలన మీద రెఫరెండం' అని మూడు నెలల క్రితం సీఎం రేవంత్‌రెడ్డి అన్న మాట. మర్చిపోయారో, వేరే కారణమేదైనా ఉందో తెల్వదు గానీ, రేవంత్ ఆ తర్వాత రెఫరెండం మాట ఎత్తలేదు. అయితే ప్రజలు మాత్రం రెఫరెండంను మర్చిపోలేదు. కాంగ్రెస్ సర్కారు ఐదు నెలల పాలనను చూసే ఈ ఎన్నికల్లో ప్రజలు తీర్పు ఇస్తారని, ఇవ్వాలని మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ స్పష్టం చేశారు. తాను తీర్చిదిద్దిన వ్యవస్థలను కూడా వాడుకోవడం చేతకాక ఐదు నెలల కాలంలోనే ప్రజలను అరిగోస పెట్టిన రేవంత్ సర్కారుపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత ఉన్నదని దాని ఫలితం ఎన్నికల్లో కాంగ్రెస్ అనుభవించ బోతున్నదని కేసీఆర్ కుండబద్దలు కొట్టారు. పరిపాలనను గాలికొదిలి, చిల్లర మల్లర రాజకీయాలు, బూతు భాషల వ్యవహారాలు చేస్తున్న రేవంత్‌రెడ్డికి ప్రజలు గట్టి గుణపాఠం చెప్పబోతున్నారని ఆయన వివరించారు. 16 రోజుల బస్సు యాత్ర ముగించుకొని హైదరాబాద్ వచ్చిన కేసీఆర్ శనివారం తెలంగాణభవన్‌లో సుదీర్ఘ మీడియా సమావేశం నిర్వహించారు.** -వివరాలు లోపలి పేజీల్లో..

### నన్నెందుకు జైల్లో వేస్తరు.. తెలంగాణ తెచ్చినందుకా?

- లక్ష రేవంత్‌రెడ్డిలు వచ్చినా బీఆర్ఎస్‌ను కూలగొట్టలేరు
- ఎంఐఎం బీఆర్ఎస్‌కు దూరమైందని ఎవరు చెప్పారు ?
- రిజర్వేషన్లు తీసేస్తామనేవారికి నేను, నా పార్టీ వ్యతిరేకం
- ముస్లింలు కాంగ్రెస్‌కు ఓటేస్తే.. బీజేపీ గెలిచే అవకాశం
- 750 మంది రైతుల ఆత్మహత్యకు మోదీనే కారణం
- బీజేపీ గెలిస్తే పెట్రోల్, డీజిల్ ధరలు రూ.400కు చేర్తయి
- తెలంగాణభవన్ ప్రెస్‌మీట్‌లో కేసీఆర్ వ్యాఖ్యలు

# మెట్రో రైల్.. ఫర్ సేల్

## మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ఎఫెక్ట్



- అమ్మకానికి పెడ్తున్న ఎల్ అండ్ టీ కంపెనీ
- 2026 తర్వాత విక్రయించే యోచన
- నష్టాలు అంతకంతకూ పెరుగుతున్నయ్
- ఫ్రీ బస్సు వల్ల మేం మెట్రోను నడపలేం
- ఎల్అండ్‌టీ ప్రెసిడెంట్ కీలక వ్యాఖ్య

(స్పెషల్ టాస్క్ బ్యూరో)

హైదరాబాద్, మే 11 (నమస్తే తెలంగాణ): హైదరాబాద్‌కు మణిహారంగా చెప్పుకొనే మెట్రో రైలును త్వరలో అమ్మకానికి పెట్టబోతున్నారు. ఈ ప్రాజెక్టు నిర్వహణ బాధ్యతల నుంచి తప్పుకోబోతున్నట్టు ఎల్ అండ్ టీ సంస్థ ప్రెసిడెంట్, శాశ్వత డైరెక్టర్, సీఎఫ్‌వో ఆర్ శంకర్ రామన్ స్వయంగా ప్రకటించారు. 2026 తర్వాత విక్రయానికి సంబంధించిన నిర్ణయం ఉంటుందని పేర్కొన్నారు. మహిళలకు ఫ్రీ బస్సు సౌకర్యం పేరిట కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకొచ్చిన 'మహాలక్ష్మి' స్కీమ్ కారణంగానే హైదరాబాద్ మెట్రో నిర్వహణ నుంచి వైదొలుగుతున్నట్టు ఆయన తేల్చి చెప్పారు. 'ఫ్రీ' › 8వ పేజీలో




### హైదరాబాద్‌పై తీవ్ర ప్రభావం


- మెట్రో సేవలు నిలిచిపోతే నగరం ఆగమాగం
- కంపెనీల రాకపై, భూముల రేట్లపై ప్రభావం › 8
- అటకెక్కనున్న మెట్రో కారిడార్ల విస్తరణ పనులు
- హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్‌పైనా నీలినీడలు




**25లేదా 27న ఎప్‌సెట్ ఫలితాలు!**

ముగిసిన పరీక్షలు › 8






## బీఆర్ఎస్ పడిలేచిన కెరటం

- మలుపు తిప్పిన కేసీఆర్ బస్సు యాత్ర
- చెక్కుచెదరని బీఆర్ఎస్ పార్టీ క్యాడర్
- కేసీఆర్‌పై తరగని ప్రజాభిమానం
- 12 లోక్‌సభ స్థానాల్లో బీఆర్ఎస్‌తో హస్తం, కమలం ముఖాముఖి పోటీ
- 5 సీట్లలో కాంగ్రెస్, ఏడు సీట్లలో బీజేపీ
- 4 స్థానాల్లో మాత్రమే త్రిముఖ పోటీ › 5

**మాటతోనే సర్కారు మెడలు వంచిండు!**

## గెలిపించుకుంటే ఇంకెట్లుంటది!

- ప్రజాసమస్యలపై గొంతెత్తి గర్జించిన కేసీఆర్
- తలొగ్గిన సర్కారు.. సమస్యలకు పరిష్కారం
- రైతులను పరామర్శించిన గంటల్లోనే నీళ్లు
- రైతుబంధుపై ప్రశ్నించిన తర్వాతే నిధులు
- రుణమాఫీపై నిలదీశాకే 'ఆగస్టు 15' గడువు
- పంటనష్టంపై ప్రశ్నించగానే 15 కోట్లు రిలీజ్
- చేనేత కార్మికులకు బకాయిలు విడుదల
- ఓయూ హాస్టల్స్ తెరిచి ఉంచేలా ఒత్తిడి
- 15 రోజుల్లోనే సర్కారుకు చుక్కలు › 5

## మోదీ చేతిలో 'యోగి' అవుట్

- 2 నెలల్లో ఆయన రాజకీయ జీవితాన్ని మోదీ అంతం చేస్తారు
- అద్వానీ, మనోహర్ జోషీలకు పట్టిన గతే ఆదిత్యనాథ్‌కూ
- ఈ ఎన్నికల్లో ఎన్డీయేకు 230 సీట్లు దాటవు › 11

కేజ్రీవాల్ సంచలన వ్యాఖ్యలు

